## లక్ష్యంతో చదివితే విజయం మీదే

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



2 లో


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 14 | మార్చి | 2024 | పేజీలు : 8


# సస్పెన్షన్ @ ఆరూరి





హనుమకొండ సూర్య ప్రతినిధి, వర్ధన్నపేట, మార్చి 13, మేజర్ న్యూస్: వరంగల్ జిల్లా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పొలిటికల్ స్టెప్‌పై సస్పెన్షన్ కొనసాగుతుంది. ఆరూరి రమేష్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజేపిలో చేరుతున్నట్లు ప్రకటించారు

మిగతా 2లో..

ఆరూరి రమేష్ ఇంటి వద్ద హైడ్రామా

ఆరూరి కోసం బీజేపీ, బీఆర్ఎస్ మధ్య లడాయి

బీఆర్ఎస్‌లో కొనసాగేందుకు ఆరూరి అనుచరులు ససేమిరా

ఊహించని రీతిలో ఆరూరికి ఎంపి టికెట్ ఆఫర్

బిజేపిలో చేరేందుకు సిద్దమైన మాజీ ఎమ్మెల్యే ఆరూరి

బుజ్జగించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నేతలు

ఎర్రబెల్లి, బస్వరాజు సారయ్య మంతనాలు

పెంబర్తి వద్ద బిజేపి నాయకులు అడ్డగింత

హైదరాబాద్‌లో కేసీఆర్‌తో భేటి

## కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని కులాలకు మతాలకు

# సమ న్యాయం

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి సీతక్కకు ఘన సత్కారం

రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

ములుగు, సూర్య ప్రతినిధి మార్చ్ 13 (మేజర్ న్యూస్):కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలోని అన్ని కులాలకు మతాలకు జనాభా ప్రాతిపదికగా సమన్యాయం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య పటేల్, ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు అశోక్ పటేల్, ములుగు జిల్లా కన్వీనర్ పిట్టల మధుసూదన్ పటేల్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించిన మంత్రి సీతక్కకు

మిగతా 2లో..

2 లో

వరంగల్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్య



2 లో

## తహశీల్దార్ ఇంట్లో ఏసీబీ సోదాలు

ఆదాయానికి మించి ఆస్తులున్నాయని ఆరోపణలు



## మహబూబాబాద్ బిజేపి అభ్యర్థిగా ప్రొఫెసర్ సీతారాం నాయక్



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 13, మేజర్ న్యూస్: మహబూబాబాద్ బిజేపి అభ్యర్థిగా ప్రొఫెసర్ అజ్మీరా సీతారామ్ నాయక్ ను ప్రకటించారు. బుధవారం బిజేపి రెండో జాబితాను విడుదల చేసింది. ఇందులో ఆరుగురు తెలంగాణ అభ్యర్థులకు స్థానం దక్కించుకున్నారు. మహబూబాబాద్ నుండి ప్రొఫెసర్ అజ్మీరా సీతారామ్ నాయక్‌ను ప్రకటించారు. వరంగల్ స్థానానికి బిజేపి హైకమాండ్ ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో

# అన్ని కులాలకు మతాలకు సమ న్యాయం



మొదటి పేజీ తరువాయి..
శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలకు సమాంతరంగా న్యాయం చేకూరుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవి చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయకు అనే విధంగా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి ముందుకు సాగుతుందన్నారు. అందులో భాగంగానే మున్నూరు కాపులకు కూడా ఒక కార్పొరేషన్ను ఏర్పాటు చేయడం జరిగిందని, దానికి కొన్ని నిధులు కేటాయించి ఆ సంఘంలోని పేదలందరికీ న్యాయం జరిగే విధంగా ఈ ప్రభుత్వం సహకరిస్తుందని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సంఘం నేతలు పెరికారి శ్రీధర్ రావు పటేల్, కనుకుంట్ల కుమారస్వామి పటేల్, ఉత్తరయ్య పటేల్, ములుగు జిల్లా సంఘం నాయకులు చింతనిపుల బిక్షపతి పటేల్, సుంకరి రవీందర్ పటేల్, గందె శీను పటేల్, రావుల రాజేష్ రావు పటేల్, నల్లెల్ల రవీందర్ పటేల్, నల్లెల్ల ఆనందం పటేల్, దనపనేని శివ పటేల్ సుంకరి సొక్కరావు పటేల్, గందె రాజు పటేల్, చక్రపు రాజు పటేల్, చక్రవ శ్రీనివాస్ పటేల్, పొడల ఓంప్రకాష్ పటేల్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# లక్ష్యంతో చదివితే విజయం మీదే

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 13 ,మేజర్ న్యూస్: విద్యార్థులు లక్ష్యంతో చదివితే పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించగలరని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. హసన్పర్తి పోలీసుల ఆధ్వర్యంలో పదవ తరగతి తుది పరీక్షలకు హాజరవుతున్న ప్రభుత్వ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లతో పాటు పరీక్షకు అవసరమైన సామాగ్రిని పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.హసన్ పర్తి పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హాజరై హసన్ పర్తి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాల్లో చదువుతూ, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరువుతున్న సుమారు ఐదు వందల మంది విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, ఇతర పరీక్షా సామాగ్రిని అండీజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పరీక్షలు అనగానే విద్యార్థులు కంగారు పడవద్దని, పరీక్షల్లో ఉన్నత మార్కులు సాధించాలంటే ప్రణాళికబద్ధంగా చదవాల్సి ఉంటుందని తెలిపారు. ముఖ్యముగా చదువు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివితే పరీక్షల్లో రాణిస్తారని పేర్కొన్నారు. పాఠశాల చదువులు ఈ పరీక్షలతో పూర్తివుతుందని ఇకపై తమ బంగారు భవిష్యత్తు కోసం ఉన్నత చదువులు చదవాల్సి ఉంటుందని తెలిపారు. ఉన్నత చదువుల సమయంలో విద్యార్థులు తప్పుడు మార్గాలు ఎంచుకోవద్దని, క్రమశిక్షణతో చదువును ఆలపర్చుకోవాలని అన్నారు. ముందుగానే మీరు సాధించాలనుకున్న లక్ష్యాలను ముందుగా నిర్దేశించుకుని లక్ష్యాలను సాధించేందుకు మరింత కష్ట పడాలని పోలీస్ కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట్ ఏసీపీ తిరుమల్, హసన్ పర్తి ఇన్స్ స్పెక్టర్ సురేష్, మండల విద్యాధికారితో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## వరంగల్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 13, మేజర్ న్యూస్: వరంగల్ లోక్ సభ అభ్యర్థిగా మాజీ మంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యకు టికెట్ కేటాయించారు.

# సస్పెన్షన్ @ ఆరూరి



మొదటి పేజీ తరువాయి..
బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజేపిలో చేరే అంశంపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. దీంతో ఆ పార్టీకి కి చెందిన బస్వరాజు సారయ్య , రాష్ట్ర రైతు రుణ కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు , కూడా మాజీ చైర్మన్ లు మర్రి యాదవరెడ్డి , సుందర్ రాజ్ యాదవులు ఆరూరి నివాసానికి చేరుకొని పార్టీని వీడొద్దంటూ విజ్ఞప్తి చేశారు. ఏదైన ఉంటే చర్చించుకుందామని తెలిపారు. ఇదే సమయంలోఅక్కడికి ఆరూరి రమేష్ అనుచరులు పెద్ద సంఖ్యలో చేరుకొని నినాదాలు చేశారు. బీఆర్ఎస్ నేతలు ఆరూరితో మాట్లాడుతూ బుజ్జగించే సమయంలో ఆరూరి భావోద్వాగానికి గురయ్యారు. కంట తడి పెట్టారు. అన్న వద్దు మళ్లీ ఓడిస్తారు అని కార్యకర్తలు అనడంతో ఆలోచనలో పడ్డారు. దీంతో ఆరూరి రమేష్ బిజేపిలో చేరకుండా చేసేందుకు స్వయంగా ఎర్రబెల్లి రంగంలోకి దిగారు. ఆరూరి ఇంటికి వచ్చి ఆయనతో మంతనాలు సాగించారు. కారులో ఆయనను తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో వాహనానికి కార్యకర్తలు అడ్డు పడి బీఆర్ఎస్ లోకి వెళ్లొద్దంటూ బ్రతిమలాడారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో వెన్నుపోటు పొడిచారని ఇప్పుడు కూడా మళ్లీ వెన్నుపోటు పొడుస్తారాని బీఆర్ఎస్ పార్టీ మనకు వద్దు అన్న అంటూ వాహనానికి అడ్డు పడ్డారు. అయితే రమేష్ కారు దిగి వచ్చి కార్యకర్తలకు నచ్చ చెప్పి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్తో కారులో వెళ్లారు. ఆరూరిని కారులో ఎక్కడికి తీసుకొని వెళ్తున్నారో తెలియదు అంటున్న బిఆర్ఎస్ నాయకులు, అనుచరులు ఎర్రబెల్లి నిఫోన్ లో సంప్రదించగా హైదరాబాద్కు తీసుకొని వెళ్లుతున్నట్లు చెప్పారు.

## పెంబర్తిలో అడ్డుకున్న బిజేపి శ్రేణులు...

హనుమకొండ నుంచి హైదరాబాద్ కు వెళ్లుతున్న బీఆర్ఎస్ నేతల కార్ల ను జనగామ జిల్లా పెంబర్తి వద్ద బిజేపి శ్రేణులు అడ్డుకున్నారు. కారులో ఉన్న దయాకర్ రావు తో సహా ఇతర నేతలను వాహనాల నుంచి దించి వేసి వారితో వాగ్వాదానికి దిగారు. ఎర్రబెల్లి దయాకర్ రావు వాహనంలో వెళ్లొద్దంటూ నినాదాలు చేశారు. దీంతో పెంబర్తి వద్ద తీవ్ర ఉద్రికత్త చోటు చేసుకుంది. తోపులాటలో ఆరూరి రమేష్ చొక్కా చినిగింది. ఈ క్రమంలో ఆరూరి రమేష్ను కిషన్రెడ్డితో ఫోన్లో మాట్లాడించారు.

## కేసీఆర్తో భేటి ...

హైదరాబాద్కు వచ్చిన ఆరూరి రమేష్ నందనగర్లోని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో భేటి అయ్యారు. ఆయనతో చర్చలు జరిపారు. ఆరూరి పొలిటికల్ స్టెప్స్ ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది.





# తహశీల్దార్ ఇంట్లో ఏసీబీ సోదాలు

## ఆదాయానికి మించి ఆస్తులున్నాయని ఆరోపణలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 13, మేజర్ న్యూస్: ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయ నే ఆరోపణల నేపథ్యంలో హనుమకొండలోని కేఎల్ఎన్రెడ్డి కాలనీలోని తహశీల్దార్ ఇంట్లో బుధవారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు.వరంగల్ జిల్లాలోని వివిధ మండలాల్లో పని చేసి ప్రస్తుతం కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంటలో తహశీల్దార్గా విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్ రజినీ ఇంట్లో అవి నీతి నిరోధక శాఖ అధికారులు బుధవారం సోదాలు నిర్వహించారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలతో ఏసీబీ అధికారులు తహశీల్దార్ ఇంట్లో సోదాలు చేపట్టినట్లు తెలిసింది. తహశీల్దార్ బంధువుల ఇళ్లలో కూడా ఏసీబీ సోదాలు జరిపినట్లు సమాచారం.

# బీసీలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం హర్షణీయం

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

## బీసీ హక్కుల సాధన సమితిరాష్ట్రఅధ్యక్షులు వెంకట్రాములు



పరకాల, మార్చి 13, సూర్య న్యూస్: బీసీల సమగ్ర అభివృద్ధి ,సంక్షేమం కోసంకార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయించడం హర్షనీయమని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. గత ప్రభుత్వం బిసి, ఎస్సీ ,ఎస్టీ ,బడుగు బలహీన వర్గాల ఎడల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను అమలుపరుస్తున్నందుకు ముఖ్యమంత్రికి , బీసీ సంక్షేమ శాఖమంత్రికి అభినందనలు తెలిపారు. ముదిరాజ్ కార్పొరేషన్ ,పద్మశాలి కార్పొరేషన్, యాదవ కురుమ కార్పొరేషన్, గంగపుత్ర కార్పొరేషన్, మున్నూరుకాపు కార్పొరేషన్, మేర కార్పొరేషన్ ,పేరిక కార్పొరేషన్ , బీసీల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు, ఎస్సీ ఎస్టీ వర్గాలకు కార్పొరేషన్ల ఏర్పాటుకు మంత్రి మండలి నిర్ణయించడం అభినందనీయమన్నారు . కార్పొరేషన్లు అన్నింటికీ తక్షణమే పాలక మండలిలను ఏర్పాటు చేసి పెద్ద మొత్తంలో నిధులను కేటాయించి బీసీ ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల వారందరి అభివృద్ధికి సంక్షేమానికిచర్యలుచేపట్టాలన్నారు. నియోజకవర్గానికి మూడు వేల ఐదు వందల ఇండ్లు, రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించినందున ఇంటి స్థలం ఉన్న వారికి ఐదు లక్షల రూపాయలు ఇల్లు నిర్మించుకోవడానికి, స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఆర్థిక సహాయం అందించాలని, 56 శాతానికి పైగా ఉన్న బీసీలకు తగిన ప్రాధాన్యత క్రమంలో ఇళ్లను మంజూరు చేయాలని వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .

# ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, అమరవాది లక్ష్మీనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం

### ముఖ్యఅతిథిగా ప్రొద్దుటూరు గౌరీ శంకర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

### అతిథిగా వజినేపల్లి అనిల్ కుమార్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి

తొర్రూర్ మార్చ్ 13 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మున్సిపాలిటీ పరిధి లో తొర్రూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బిజ్జాల.అనిల్ కుమార్, ఆధ్వ ర్యంలో గాంధీ విగ్రహం దగ్గర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన ముఖ్యమంత్రి ఎనుమల. రేవంత్ రెడ్డి ,మరియు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్వి రెడ్డి రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమరావది. లక్ష్మీనారాయణకు తోరూర్ మండల సంఘం సభ్యులు ధన్యవాదాలు తెలిపినారు. పట్టణంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు .. బిజ్జాల.అనిల్ కుమార్ ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహం దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మా మిడాల. యశస్విని రెడ్డి ,రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు. అమరవాది. లక్ష్మీ నారాయణ, గార్ల చిత్రపటాలకు బుధవారం పాలాభిషేకం చేసినారు కార్యక్ర మంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు పొద్దు టూరు .గౌరీశంకర్ మహబూబాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్య దర్శి .రజినేపల్లి .అనిల్ కుమార్ ,తొర్రూర్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ. సురేష్, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి చౌడవరపు .రాము, వాసవి క్లబ్



రీజియన్, పి .ఆర్. ఓ చిదిరాల .రవి ,ప్రతాపని వెంకటేశ్వర్లు రేగురి నరసయ్య తొర్రూర్ .వాసవి క్లబ్. అధ్యక్షురాలు .దారం .గాయత్రి మధు, రేవూరి శ్రీనివాస్ , శిబిరాల నవీన్. తొర్రూర్ వాసవి యూత్ క్లబ్ సభ్యులు కందుకూరి .అఖిల్ ,చిదిరాల. నిఖిల్ వాసవి క్లబ్ సభ్యులు రేణిగుంట్ల .ప్రసాద్ ,గుండా. శ్రవణ్, మాలే .మోహన్ రావు, మంచినీళ్ల.నవీన్ కుమార్. కమటాల, వెంకన్న ,కొత్త. సత్యనారాయణ, మునుగోటి. మధు, బుద్ధా శేఖర్ మరియు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.




## విద్యార్థులు తమ లక్ష్యసాధనకు కృషి చేయాలి

కేసముద్రం,మార్చి 13, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు తమ లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలని విశ్రాంత హెచ్ఎం ,ఎంఈఓ నల్ల లింగయ్య అన్నారు. కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామంలోని జడ్పీ హైస్కూల్ లో పాఠశాల ప్రధానోపాధ్యా యులు కోట కనకయ్య అధ్యక్షతన పాఠశాలలోని 10వ,తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్ల లింగయ్య మాట్లాడుతూ..వార్షిక పరీక్షలు అంటే విద్యార్థులు భయపడవద్దని,ప్రణాళిక బద్ధంగా చదివి, నిర్భయంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించి,తల్లిదండ్రులు పాఠశాలకు చక్కని పేరు తేవాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయన ఎస్ ఎస్ సీ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. అదేవిధంగా10 తరగతి వార్షిక పరీక్షలలో జీ పీ ఏ 10/10 సాధించిన విద్యార్థులకు రూ.1000 పారితోషకం అందజేస్తానని నల్ల లింగయ్య తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు కోట కనకయ్య మాట్లాడుతూ... ఎస్ ఎస్ సీ విద్యార్థులు మనోధైర్యం తో వార్షిక పరీక్షలు రాసి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి, లక్ష్యాన్ని సాధించి, తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని పాఠశాల హెచ్ఎం కోట కనకయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుమారస్వామి,రమేష్, గోపికృష్ణ, ఫాహిమ్,నరేష్ కుమార్, శ్రీనివాస్,భార్గవి, లక్ష్మణ మూర్తి,సీఆర్పీ నేరెళ్ల పద్మ,జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు అందుబాటులో ఉన్న వారపు సంత

### వెంటనే కాలి ప్రదేశానికి సంతను మార్చాలి

నెల్లికుదురుమార్చి 13 మేజర్ న్యూస్(సూర్య): గ్రామీణ ప్రజలలోప్రత్యేక పాత్ర పోషిస్తున్న వారపు సంతప్రమాదాలకు అందుబాటులో ఉన్నాయి. ఒక ప్పుడు సొంత స్థలాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్లో నడిచేవి ,కాలం గడిచినాకొద్ది క్రమక్రమంగా సంతలురోడ్లపైకి చేరాయి.వారపు సంతని ర్వహణలోఆదాయం గ్రామపంచాయతీలకు అందినప్పటికీసంత నిర్వహణకు కావలసిన సౌకర్యాలు అందించడంలో విఫలమవుతున్నారు.ఇదిలా ఉండగా ప్రతిసోమవారం మండల కేంద్రంలో నిర్వహించేవారం సంతరోడ్లపై సంతను నిర్వహించడం వల్ల మండల వాసులకు విద్యార్థులరాకపోకలకు తీవ్ర అంతరా యం ఏర్పడుతూ,వాహనాలరద్దీతో యాక్సిడెంట్ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.అధికారుల స్పందించి వారం సంతను కాళీ ప్రదేశంలోకి



మార్చి,ప్రజలను అపాయం నుండి తప్పించాలని వాపోతున్నారు.

# సీసీ రోడ్ల సైడ్ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

మహబూబాబాద్, టౌన్, మార్చి13, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 16వ వార్డ్ ఎల్బీజీనగర్ కాలనీలో 10 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగాసీసీ రోడ్ల మరియు సైడ్ డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని బుధవారం డాక్టర్ ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలోఉన్నటువంటి ప్రధాన సమస్యలను దిశలవారీగా పరిష్కరిస్తానని కాలనీ వాసులకు తన సొంత నిధులతో500 మీటర్లు పొడవు వీచే రోడ్డు 5 లక్షల రూపాయలతో నిర్మాణాన్ని చేపడతానని అన్నారు. మహబూబాబాద్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ ఉమా మురళి నాయక్ 16వ వార్డులో వేసినటువంటి సీసీ రోడ్లను కాలనీ వాసులకు గుర్తు చేశారు నాపై ఎంతో నమ్మకం ఉంచి 50 వేల పైచిలుక మెజార్టీ ఇచ్చి నన్ను గెలిపించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ రావుల లలిత, సీపీఎం పార్టీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు రావుల రాజు, సీపీఎం పార్టీ నాయకులు బూర్గుల లక్ష్మణ్, వార్డు సభ్యులు పోతురాజు, భూక్య శ్రీను, అంబల శివ, శంకర్ లింగం, చుక్కల ఉదయ్ చందర్,





ఎడ్ల రమేష్, సీపీఎం పార్టీ శాఖ కార్యదర్శి లు బడుగుల లక్ష్మయ్య, ఆకుల సతీష్, వంకుడొతు రమాదేవి, బానోతు సురేష్, పాటి సారయ్య, బానోతు సిజ్జిరాం నాయక్, బానోతు ప్రకాష్, బానోతు సుమన్, బొజ్జ వెంకన్న, ముకరంజన్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడండి



## అందుబాటులో ఉన్న 15 ఫైనాన్స్ నిధులను వాడుకోండి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

గోవిందరావుపేట, మార్చి 13 (మేజర్ న్యూస్ సూర్య): వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుదవారం గోవిందరావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో త్రాగునీరు సరఫరాపై మండల స్థాయిసమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వారీగా త్రాగునీరు సమస్యలపై వివరంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలము ఏప్రిల్, మే మాసంలలో ఎలాంటి మంచినీరు సమస్యలు రాకుండా చూడాలని ప్రత్యేక అధికారులను కార్యదర్శులను ఆదేశించినారు. హాబిడేషన్లో మంచినీరు సరఫరా సరిగ్గా జరగాలని ఆదేశించినారు. అందుబాటులో ఉన్నటువంటి 15 ఫైనాన్స్ ఫండ్ ను త్రాగునీరు సమస్యలకు వినియోగించాలన్నారు. చేతిపంపులు వినియోగంలోకి వచ్చే విధంగా చూడాలన్నారు. ఇక్కడ కూడా మరమ్మతులు లేకుండా చేతి పంపులు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు. ముందస్తుగా



కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించినారు. ఎక్కడైనా ఏమైనా మేజర్ సమస్యలు తలెత్తినచో తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశంలో సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ మిషన్ భగీరథ కే. మల్లేష్, ఈఈ ఎంబి ఇంట్రా సిహెచ్ సుభాష్, డిపిఓ స్వరూప రాణి, ఎంపీడీవో జి జవహర్ రెడ్డి, తాహాసిల్దార్ సృజన్ కుమార్, ఎంపీఓ సాజిదా బేగం, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చంద్రకాంత్, సిహెచ్ మదు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## ధూమపానం వద్దు
## మీ కుటుంబ ఆరోగ్యం ముద్దు

కేసముద్రం ,మార్చి 13, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, కేసముద్రా మండలం, ఆదివాసీ ప్రాంతం నర్సింహుల గూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు నో స్మోకింగ్ డే ర్యాలీ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు కొడిపాక రమేష్ మాట్లాడుతూ.. పొగ త్రాగడం ,పొగ పీల్చడం వల్ల దాదాపు 70 రకాల క్యాన్సర్ కారకాలు శరీరంలోకి చేరతాయని, అలాగే ఒక సిగరెట్ త్రాగడం వల్ల త్రాగిన వారికి, పొగ పీల్చిన వారికి గుండె, శ్వాస కోశ, కిడ్నీలకు సంభందించిన వ్యాధులు వస్తాయని,ఈ విషయాలను తమ కుటుంబ సభ్యులకు తెలియజేసి ,వారికి నచ్చచెప్పి పొగతాగే వారిని ఇకనైనా మానిపిూచాలని కోరారు. సహ ఉపాధ్యా యుడు పెరుమాండ్ల ప్రభాకర్ మాట్లాడుతూ.. బహిరంగ ప్రదేశాల్లో సిగరెట్, బీడీ ,చుట్ట త్రాగడం నిషేధం అని, త్రాగితే రూ. జరిమానా విధిస్తారని తెలిపారు.ఆ తర్వాత విద్యార్థులు ప్లకార్డులతో ధూమపానం వద్దు - మీ ఆరోగ్యం ముద్దు, ధూమపానం కాలిస్తే అది మీ కుటుంబాన్ని కాలుస్తుంది, పొగత్రాగడం మీకు, మీ కుటుంబ ఆరోగ్యానికి హానికరం అని నినదిస్తూ గ్రామంలో ధూమపాన వ్యసనానికి బలైన వారిని కలిసి వారికి విద్యార్థులు నమస్కరించి, పుష్పాలు అందజేసి ఇకనైనా ధూమపానం మానేయాలని విన్నవించారు.

## లక్ష్మీ సీడ్స్ వారి 'లక్ష్మీ-405'
## హైబ్రిడ్ మొక్కజొన్న క్షేత్రప్రదర్శన



వేలేరు. మార్చి 13 సూర్య న్యూస్: హన్మకొండ జిల్లాలోని వేలేరు మండలం,షోడశపల్లి గ్రామానికీ చెందిన రైతు కొయ్యడ శ్రీలత లక్ష్మీ సీడ్స్ నూతనంగా ఉత్పత్తి చేసి, రైతులకు విడుదల చేసినటువంటి లక్ష్మీ-405 అనే సంకరజాతి మొక్కజొన్న విత్తనాణ్ణి తన 2 రెండు ఎకరాల పొలంలో యాసంగి(రబీ) పంటగా నాటుకోవటం జరిగింది.లక్ష్మి 405 అనే మొక్కజొన్న పంట అధిక దిగుబడి రావడం తో ఏ రైతు సంతోషం వ్యక్తం చేసారు.ఈ మొక్కజొన్న విత్తనాల గురించి కంపనీ మేనేజర్ గంగా రెడ్డి మాట్లాడుతూ,ఈ లక్ష్మీ-405 విత్తనాలు నాటుకుంటే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని ఈ రకంలో ప్రతీ మొక్కజొన్న కండెకి 18 నుండి 20 వరుసలు కలిగిఉండి,అధిక బరువుతో కూడిన మంచి ముదురు నారింజ రంగు గింజలు,అధిక రోగనిరోధక శక్తి వుండడంవలన రైతులకు పురుగుమందు పిచికారీ ఖర్చు చాలా తక్కువ తద్వార అధిక దిగుబడి మంచి మార్కెట్ ధర ఇలాంటివిశిష్ట లక్షణాలను వివరించారు. ఈ క్షేత్రస్థాయి ప్రదర్శనలో వేలేరు మరియు మల్లికుదుర్ల, మార్కెట్ కు చెందిన మానస ఫెర్టిలైజర్ యజమాని కుమార స్వామి అలాగే చుట్టు పక్కల మార్కెట్లకు సంబందించిన డీలర్లు 30 మందికి పైగా హాజరుకావడం జరిగింది.ఈ కార్యక్రమం లో రిజనల్ మేనేజర్ గంగారెడ్డి, సేల్స్ ఆఫీసర్ సన్నిత్ ఫిల్ ఆఫీసర్ బంక శీనువాస్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## విజయ డైరీ సమస్యలు పరిష్కారించండి

### విజయ డైరీ జిల్లా అధ్యక్షులు -ఇరుకు దేవేందర్ రావు

ఖానాపూర్ మర్చి,13, సూర్య న్యూస్ : ఖానాపూర్ మండలం లోని అశోక్ నగర్ కు చెందిన విజయ డైరీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఇరుకు దేవేందర్ రావు, సోమాజిగూడ లో విజయ కాకతీయ పాడి రైతుల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు విజయ డైరీ ఎండిని సోమాజిగూడ విజయ డైరీ ఆఫీసులో కలవడం జరిగింది. వారు విజయ డైరీ వరంగల్ జిల్లా లోని సమస్యలను పరిష్కా రించాలని కోరగా, విని సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కరిస్తానని తెలిపి వరంగల్ విజయ డైరీ సందర్శిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వెంటనే బిల్లులు ఇవ్వడం ఇప్పించడం జరుగుతుంది నాకు కొంత సమయం ఇవ్వగలరని కోరినారు అని విజయ డైరీ జిల్లా అధ్యక్షులు ఇరుకు దేవేందర్ రావు తెలిపారు.

## తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలి

### సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్



కేసముద్రం, మార్చి 13, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు 10వ తరగతి వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని గోపా డివిజన్ అధ్యక్షులు, సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు. బుధవారం కేసముద్రం విలేజ్ జడ్పీ హైస్కూల్ లో పాఠశాల ప్రధానోపాధ్యా యులు, మండల నోడల్ హెచ్ఎం కొత్త జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఎస్సీ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,రాతకిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. విద్యను అభ్యసించడానికి ప్రభుత్వ,ప్రైవేటు అనే తారతమ్యాలు లేవని, చదువులో ఉన్నత శిఖరాలు అధిరోహించ డానికి నిరంతరం శ్రమించాలని అన్నారు. మండల నోడల్ హెచ్ఎం కొత్త జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులను ప్రోత్సహించేందుకు సమ్మయ్య గౌడ్ చేస్తున్న సేవలు పలువురికి స్ఫూర్తిదాయకం అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులు, పాఠశాలకు చక్కని పేరు తేవాలని హెచ్ఎం కొత్త జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సలహాదారులు సామల నరసయ్య, కత్తెరశాల శ్రీనివాస్, మాసాడి శ్రీను, చిట్ల సంపత్,మోడెం రాజు, రఘోత్తం రెడ్డి,వల్లందాస్ రవి,తుంపిల్లవెంకన్న, కొలిపాక వెంకన్న,కీర్తి సురేందర్,చిట్ల రవి,బైరు వెంకన్న,అజ్మీర రమేష్, పెండెల లక్ష్మణ్,భానోత్ కిషన్,ఎన్నమాల మహేందర్,బోళ్ల కట్టయ్య, బోల్ల అశోక్,వేముల వెంకటరెడ్డి,బాలు,దీనమ్మ,గూబ వెంకటయ్య, కొల్లూరు స్వామి, ఉపాధ్యా యులు సత్యనారాయణ, నాగమణి,జ్యోతి, రామ య్య,పార్వతి, శ్రీనివాస్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మురికి కాలువతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

### లెవెలింగ్ సక్రమంగా లేక నిలుస్తున్న మురికి నీరు

### దోమలు దుర్గంధం తో ఇక్కట్లు

### కల్వర్టు కు అడ్డంగా భగీరథ పైపు లైన్

### పట్టించుకోని అధికారులు

కేసముద్రం, మార్చి 13, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం వ్యవసాయ మార్కెట్ సమీపంలో మురికి కాలువ లో నీరు ఎటు వెళ్లకుండా నిలిచి పోవడంతో కొద్దిరోజులుగా చుట్టుపక్కల ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గిర్ని తండ నుంచి మార్కెట్ రోడ్డు మీదుగా పెద్దాయి చెరువు వరకు ఈ కాల్వ ఉంటుంది. వరదకాల్వగా రికార్డుల్లో ఉండగా ప్రస్తుతం వరద లేకపోవడంతో మురికి కాలువగా వాడుతున్నారు. ఈ కాలువను కొన్ని





సంవత్సరాల క్రితం ఒక నాయకుడు కాంట్రాక్టు తీసుకొని నిర్మాణం చేశాడు. అయితే ఆ సమయంలో కాల్వ లెవెల్ సక్రమంగా చేయకపోవ డంతో నీరు వెళ్లకుండా ఇండ్ల మధ్యలోనే నిలిచిపోయింది.దీంతో పలువురు తప్పనిసరి పరిస్థితుల్లో కాల్వను మరోవైపు ధ్వంసం చేసి మురికినీటిని పెద్ద మిల్లు వెనుకవైపునున్న ఖాళీ స్థలంలోకి వెళ్లే విధంగా చేశారు. ప్రస్తుతం పెద్ద మిల్లు వెనుకవైపున ఖాళీ స్థలాన్ని ప్లాట్లుగా చేసి విక్రయించడంతో ఆ ప్లాట్ల యజమానులు మురికి నీరు రాకుండా కాల్వకు ఏర్పాటుచేసిన గండిని పూడ్చి వేశారు. దీంతో మళ్లీ కథ మొదటికి వచ్చినట్లయింది. మురికి నీరంతా మార్కెట్ మెయిన్ రోడ్డు లో ఉన్న కల్వర్టు వద్దనే నిలిచిపోతుంది. దీనికి తోడు కొన్ని సంవత్సరాల క్రితం కల్వర్టుకు అడ్డంగా మిషన్ భగీరథ పథకానికి చెందిన భారీ సైజు నీటి పైపులు వేశారు. దీంతో కల్వర్టులో ఉన్న చెత్తాచెదారం తొలగించినప్పటికీ మిషన్ భగీరథ పైపు అడ్డుగా ఉన్న కారణంగా మురికి నీరు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. ఇటు కల్వర్టు నుంచి వెళ్ళకుండా అటు పెద్ద మిల్లు వైపు నుంచి మురికి నీరు వెళ్లకుండా కాల్వలోనే నిలిచిపోయి దోమలకు నిలయంగా మారడంతో పాటు దుర్గంధంతో పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయంపై స్థానిక గ్రామపంచాయతీ అధికారులు వచ్చి చూసి వెళ్లారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ కాల్వలోని నీటిని ప్రవహించే విధంగా పునర్నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

# అభివృద్ధి చేసి చేతల్లో చూపండి... కూల్చివేతల్లో కాదు

### బీఆర్ఎస్ కార్పొరేటర్లు

హనుమకొండ టౌన్ మార్చి 13 మేజర్ న్యూస్: కాంగ్రెస్ , బీజేపీ నేతలు విధ్వంస రాజకీయాలు మానుకోవాలని బీఆర్ఎస్ కార్పొరేటర్లు అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలోని వేల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని వివరించారు. ఈక్రమంలో వడ్డేపల్లిలోని ముదిరాజ్ వాడలో రోడ్ వైడనింగ్ కోసం రూ.45 లక్షల నిధులతో చేపట్టిన పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఏర్పాటు చేయగా గుర్తు తెలియని నిందితులు ధ్వంసం చేశారు. కాగా, శిలాఫలకం ఉన్న దగ్గర కాంగ్రెస్ పార్టీ వారు ఫ్లెక్సీ ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ దుశ్చర్యకు కాంగ్రెస్ పార్టీ వారే పాల్పడరనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. కావున శిలాఫలకాన్నిధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసి చేతల్లో చూపాలని, కూల్చివేతల్లో కాదని అన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తెచ్చిన నిధులకే నేడు శంకుస్థాపనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. దమ్ము ఉంటే ప్రత్యేక నిధులు తీసుకురావాలని అన్నారు. కాగా శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు



తీసుకోవాలని సీపీ, మున్సిపల్ కమిషనర్, హనుమకొండ ఏసీపీ ని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్ రావు, చెన్నం మధు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, ఇమ్మడి లోహితా రాజ్, బీఆర్ఎస్ నాయకులు నయీముద్దీన్, పులి రజినీకాంత్, దువ్వ కనకరాజ్, ఖలీల్, శ్రీకాంత్ చారి, కళ్యాణ్, ప్రభు, చిన్నా, ఇస్మాయిల్, తదితరులు ఉన్నారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షం

కాటారం, మార్చ్ 13, మేజర్ సూర్య న్యూస్: మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్నూరు కాపు భూపాల్ పల్లి జిల్లా కమిటీ సభ్యులు కొట్టే శ్రీశైలం పత్రికా ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వంద రోజులకే కార్పొరేషన్ ఏర్పాటు చేసి మున్నూరు కాపు



కులస్తుల అభివృద్ధికి పాటుపడుతుందని నిరూపించింది అన్నారు. గత ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం శుభ పరిణామం అన్నారు.కార్పొరేషన్ ద్వారా ఎంతోమంది పేద వర్గాలకు చెందిన మున్నూరు కాపు కులస్తులు బాగుపడే అవకాశం ఉందన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, మంత్రి వర్గానికి మున్నూరు కాపు కులస్తుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. .

# కాకతీయ గ్రామీణ వికాస బ్యాంక్ ద్వారా జేఎల్‌జి ఋణాలుపై రైతులతో సమావేశం

ఏటూరునాగారం మార్చి 13మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండలం కేంద్రంలోని చిన్న బోయినపల్లి గ్రామంలో బుధవారం రోజున కాకతీయ గ్రామీణ వికాస బ్యాంక్ మేనేజర్ అండ్ రీజినల్ మేనేజర్ హాజరై జే ఎల్ జి రుణాలు తీసుకున్న లబ్ధిదారులతో మాట్లాడారు,రీజినల్ బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ ఒక్కొక్క జె ఎల్ జి సంఘ సభ్యులు ఐదుగురు కలిసి ఒకటేసారి కట్టినట్టయితే 50 శాతం వడ్డీ రాయితీ ఇస్తామని తెలియజేశారు, మరియు జె ఎల్ జి రుణాలు తీసుకున్న సభ్యులందరూ రుణాలు మాఫీ అయితాయని భావించి కట్టకపోవడంతో తీసుకున్న రుణాలకు వడ్డీ పడి అధిక మొత్తంలో చెల్లించవలసి వస్తున్నది ,కావున జే ఎల్ జి సభ్యు లను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం లో హరితహారం లో భాగంగా ఏజెన్సీ గ్రామమైనటువంటి చిన్న బోయినపల్లి ఫారెస్ట్ అధికారులు భూములను అడ్డుకొని దున్ననివ్వకుండా పంట చేసుకొని ఇవ్వకుండా చేయడం వలన మీరు బకాయిలు చెల్లించలేదని గ్రామ ప్రజలందరూ కలిసి ఏకతాటిలో చెప్పడంతో మా యొక్క పరిధిని చూసుకొని 50 శాతం మిన హాయింపు చేసి మిగతా డబ్బులు కట్టవలసిందిగా తెలియజేశారు. జే ఎల్ జి సభ్యులందరూ కలిసి రైతు కమిటీ అధ్యక్షుడు వడకాపురం సారయ్య ఆధ్వ ర్యంలో బ్యాంక్ రీజినల్ మేనేజర్ గారికి వినతి పత్రం అందజేశారు. జే ఎల్ జి గ్రూపులో సివిల్ కు అటాచ్ చేయొద్దని సభ్యులు వేడుకున్నారు ,ఇట్టి కా ర్యక్రమంలో ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ జగోర్ ,ఫీల్ అసిస్టెంట్ సురేష్ ,మ రియు అడ్వకేట్ సిహెచ్ వెంకటసుబ్బయ్య,రామచంద్ర మూర్తి చిన్న బోయినపల్లి రైతు కమిటీ అధ్యక్షుడు వడకాపురం సారయ్య మాజీ ఎంపీపీ మెహర్ నిషా పత్తి మహమ్మద్, వార్డ్ నెంబర్ నూర్జాన్ కోడం శారద, ఖాజా పాషా, గంట బుచ్చిరెడ్డి మెరుగు ప్రసాద్,జూ బ్యాంకు మిత్ర కవిత ,సిఏ శ్రీలత, జేఎల్‌జి రుణాలు తీసుకున్న సభ్యులందరూ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## మొదటిసారిగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

### ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్



నర్సింహుల పేట మార్చి 13 సూర్య మేజర్ న్యూస్.మొట్ట మొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషం. ఉందని మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చౌడావరపు శ్రీనివాస్ సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ మండల సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.. మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఈ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి వర్యులు భట్టి విక్రమార్క్, ఆమోదించిన మంత్రి మండలికి సహకరించిన ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బి సోమయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి విక్రం, మండల కార్యదర్శి మాసట్టి ఉపేందర్,కోశాధి కారి బి సోమేశ్వరరావు,మండల ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, ఉపేందర్,దేవయ్య,సంఘం తరపున ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

## బారాస నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోకూడదు

### మట్టేవాడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసం వీరస్వామి



గూడూరు మార్చి 13 మేజర్ న్యూస్ (సూర్య): బారాస నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోకూడదని కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు వాసం వీరస్వామి అన్నారు ఈ సందర్భంగా మట్టేవాడ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసవి వీరస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ కాంగ్రెస్ పార్టీ అనుమతి లేకుండా భరసా నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి తీర్చుకోకూడదని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆరువాసు బి కృష్ణ కే సురేందర్ డి సదానంద చారి బి ఉపేందర్ మీ పాపయ్య ఈ శ్రీను కె వెంకన్న కే మల్లయ్య రామచందర్ మూతి వెంకన్న సమ్మయ్య పి అశోక్ డి రమేష్ కే కృష్ణ డి రాజు బి స్వామి ఈ రాజు ఈ శ్రీను ఎం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ దందాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

### తొర్రూరు డిఎస్పి సురేష్

### అక్రమంగా ఇసుకరవాణాచేసిన 14 ట్రాక్టర్లుసీజ్



నెల్లికుదురు మార్చి 13 మేజర్ న్యూస్(సూర్య): అక్రమ దందాలకు పాల్పడితే ఎవరిని ఉపేక్షించేది లేదని తొర్రూరుడి.ఎస్.పిసురేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న14 ట్రాక్టర్లనుసీజ్ చేశారు.అనంతరం డిఎస్పి సురేష్ మాట్లాడుతూ గత కొంతకాలంగా ఆఖరి వాగు నుండిఅక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడుతున్నవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, ఎంతటివారైనాచట్టం దృష్టి నుండి తప్పించుకోలేరనిహెచ్చరించారు.గత రెండు రోజుల నుండి జరుగుతున్నఅక్రమ ఇసుక రవాణా పైదృష్టి సారించి, చాకచక్యంగా ట్రాక్టర్లను సీజ్ చేసినఎస్సై కనుకుల క్రాంతి కిరణ్ పోలీసు బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు సిఐ సంజీవ,క్రాంతి కిరణ్,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం

### గొండ్వానా సంక్షేమ పరిషత్

### ఆదివాసి చట్టాలపై అవగాహన లేని అధికారిని

### సస్పెండ్ చేయ్యాలి

### ఆదివాసుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన

### సహించం జి ఏస్ పి పూనెం సాయి



వెంకటాపురం నూగూరు మార్చి 13 సూర్య మేజర్ న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో కొమరం భీమ్ కాలనీ ఆదివాసీలు మరియు జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి జిఎస్పి ములుగు జిల్లా అధ్యక్షులు రేగ గణేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనితి వెంకటకృష్ణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్ ఆధ్వర్యంలో వెంకటాపురం మండలం కొమరం భీం కాలనీ ఆదివాసీలు గత 30 సంవత్సరాల నుండి సాగు చేస్తున్న భూమిని రాజకీయ పార్టీ కుట్రతో గిరిజనేతరులు ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని,కొమరం భీం ఆదివాసీలకు ఆ భూమినీకి రక్షణ కల్పించాలని కోరుతూ వెంకటాపురం ప్రధాన రహదారి పై రాస్తా రోకో నిర్వహించడం జరిగింది.రాస్తారోకో నిర్వహణ దగ్గరకు వెంకటాపురం ఎస్ఐ ఆర్ అశోక్ వచ్చి



ఆదివాసీ పక్షాన నిలబడతమని హామీ ఇవ్వడంతో రాస్తారోకో ముగించడం జరిగింది.అనంతరం వెంకటాపురం తాసిల్దార్ కార్యాలయం వద్దకు కొమరం భీం కాలనీ ఆదివాసీలు వినతి పత్రం సమర్పించి ఈ సందర్భంగా జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి ములుగు జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.ఆదివాసి భూముల జోలికి రావద్దని వస్తే ఉద్యమ బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేశారు.అలాగే వెంకటాపురం మండల డిప్యూటీ తాసిల్దార్ ఆదివాసీ చట్టాల పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు ఆదివాసీ చట్టాల పై అవగాహన లేకుండా కించపరిచేలా మాట్లాడుతున్నారని డిప్యూటీ తాసిల్దార్ ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఐదవ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసి చట్టాలపై అవగాహన లేని అధికారులను ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఆదివాసీల భూములకు రక్షణ ఇవ్వవలసిన అధికారులే గిరిజనేతరులకు కొమ్ముకాస్తూ అమ్ముడుపోతున్నారని ఆరోపించారు.గతంలో ములుగు సబ్ కలెక్టర్ గా విధులు నిర్వహించిన ఐఏఎస్ వీపీ గౌతమ్,ప్రభుత్వ భూములను గుర్తించి ప్రభుత్వ భూములకు రక్షణగా దిమ్మలను నిర్మించారని,ప్రభుత్వ భూములను గిరిజనేతరులు ఆక్రమించుకొని వన్ ఆఫ్ సెవెంటీ చట్టానికి విరుద్ధంగా బహులంతస్తులు నిర్మిస్తుంటే అధికారులు నిద్రపోతున్నారా అని వారు ప్రశ్నించారు. కొమరం భీం కాలనీ ఆదివాసి భూముల జోలికి వస్తే మాత్రం జరగబోయే ఎంపీ ఎన్నికల్లో అభ్యర్థులను అడ్డుకుంటామని అన్నారు.



## విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికే టెన్త్ క్లాస్ టాలెంట్ టెస్ట్

### పరకాల సిఐ రవి రాజా



పరకాల, మార్చి 13, సూర్య న్యూస్: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికే ఎస్ఎఫ్ఐ టెన్త్ క్లాస్ టాలెంట్ టెస్ట్ అని పరకాల సిఐ రవి రాజా అన్నారు. బుధవారం పరకాల పట్టణంలోని గరల్స్ హైస్కూల్లో గత నెలలో నిర్వహించినటువంటి ఎస్ఎఫ్ఐ టెన్త్ క్లాస్ టాలెంట్ టెస్ట్ విజేతలకు అభినందన సభ నిర్వహించారు. అభినందన సభకు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కళ్యాణ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పరకాల సిఐ రవి రాజా హాజరైన్నారు. టెన్త్ క్లాస్ టాలెంట్ లో మొదటి స్థానం లో నిలిచిన శారదా విద్యాలయం విద్యార్థి లక్ష్మి రాజు, ద్వితీయ స్థానం లో నిలిచిన ఎస్ఆర్ డిజి హైస్కూల్ విద్యార్థి డి. సిరి లకు ఎస్ఎఫ్ఐ షీల్ , రైటింగ్ అందచేశారు. అనంతరం సిఐ రవి రాజా మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్ వల్ల విద్యార్థుల్లో ఉన్నటువంటి సృజనాత్మకతను తమలోని టాలెంట్ ను వెలికి తీయడానికి ఈ పరీక్ష యొక్క ముఖ్య ఉద్దేశమని చెప్పారు. నేటి ఇంటర్నెట్ ప్రపంచీకరణ యుగంలో యువత విద్యార్థులు సెల్ఫోన్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కేవలం తమయొక్క అవసరాల రీత్యా అత్యవసరాల రీత్యా మాత్రమే సెల్ఫోన్స్ ని వాడాలని తెలిపారు. డ్రగ్స్, మద్యపానానికి దూరంగా ఉంటూ తమ తల్లిదండ్రుల లక్ష్యాల వైపు ముందుకు సాగాలని చెప్పారు. టాలెంట్ టెస్ట్ నిర్వహించినటువంటి ఎస్ఎఫ్ఐకి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో స్టాలిన్, జస్వంత్, మడికొండ ప్రశాంత్, ప్రేమ్, బొచ్చు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ క్రీడలు మానండి

### శారీరక,మానసిక దృఢత్వం కోసం క్రీడలు ఆడండి

### అంతర్జాతీయ క్రీడాకారుడు వాంకుడొత్ తరుణ్ నాయక్



కేసముద్రం, మార్చి 13, మేజర్ న్యూస్ (సూర్య): క్రీడలు మానసిక, శారీరక దృఢత్వానికి తోడ్పడుతాయని వాటిని శారీరక శ్రమతో ఆడాలే తప్ప మొబైల్ ఫోన్లో ఆడడం సరికాదని అంత ర్జాతీయ క్రీడాకారుడు తరుణ్ నాయక్ అన్నారు. బుధవారం తరుణ్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామాల్లో క్రీడలను ప్రోత్సహిం చడం వల్ల నైపుణ్యమైన క్రీడాకారులను గుర్తించడం జరుగుతుందని అన్నారు. క్రీడాకారులకు తగిన సౌకర్యాలు కల్పించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం ద్వారా గ్రామాల్లో యువత ప్రోత్సహించబడతారని, అదే విధంగా క్రీడల ద్వారా స్నేహపూర్వక సంబంధాలు ఏర్పడతాయని అన్నారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక దృఢత్వం ఏర్పడి చదువుల్లో చురుకుగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుత కాలంలో యువత ఎక్కువగా మొబైల్ ఫోన్ లలో మునిగిపోయి క్రీడలు సైతం మొబైల్ లోనే ఆడి తమ ఉజ్వల భవిష్యత్తు ను అంధకారం చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.సెల్ ఫోన్ లు ఎక్కువగా వినియోగించడం వల్ల పిల్లలు,యువత మానసిక రుగ్మతకు గురవుతున్నా రని,చిన్న సమస్య వచ్చినా తట్టుకోలేని స్థితికి వెళ్లి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తరుణ్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.పిల్లలు, యువత మేల్కొని సెల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించి,చదువు తో పాటు క్రీడల పై ప్రత్యేక శ్రద్ధ వహించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తరుణ్ నాయక్ కోరారు.

# రంజాన్ ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు చేపట్టాలి




### జిల్లా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి

వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 13 మేజర్ న్యూస్ (సూర్య)రంజాన్ ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి ఆదేశించారు.బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో ఆమె జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్ తో కలసి రంజాన్ పర్వదినం నేపథ్యంలోఇంచార్జి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య అధ్యక్షతన జరిగిన సంబంధిత ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, ముస్లిం మత పెద్దలతో పండుగ నిర్వాహణ ఏర్పాట్లపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ..రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మసీదులు, ఈద్గాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు తగినంత లైటింగ్, పటిష్ట పారిశుధ్యం చేయాలన్నారు. పోలీసు, జి డబ్ల్యూ ఎం సి, ఇతర శాఖల సమన్వయం తో పండుగ నిర్వహణ ఏర్పాట్లను చేయాలన్నారు.ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు ఏర్పాట్ల విషయమై అదనపు కలెక్టర్, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర అనీస్ ఉర్ రషీద్, ఎన్పిడిసిఎల్



ఎస్ ఈ మధుసూదన్, ఏసీపీలు నందిరామ్ నాయక్, సీఎం హెచ్ ఓ రాజేష్, ఇంజనీరింగ్ అధికారులు, ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితానికి కీలక మలుపు పదవ తరగతి

## 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు జయ



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలం లోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించారు. 9వ తరగతి విద్యార్థులు 31మంది పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు చెప్పారు.పదవతరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సభ పలువురిని ఆకట్టుకుంది.విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు చూపరులను అలరించాయి.ఈ సందర్భంగా ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలన్నారు.10/10 జిపిఏ సాధనకు కృషి చేయాలని,వంద శాతం ఉత్తీర్ణత తీసుకురావాలని,పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు.ఏకాగ్రత, సమయపాలన పాటించటం ద్వారా, ఉపాధ్యాయుల మాటలు ప్రేరణగా, తల్లిదండ్రుల కష్టం స్ఫూర్తిగా తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చవచ్చని అన్నారు.10వ తరగతి విద్యార్థులు చదువు ముగించుకొని వెళుతూ ఉంటే తమకు చాలా బాధగా ఊందని 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థుల మీద వారి ప్రేమను వ్యక్తపరిచారు.ఉపాధ్యాయులతో ఎంతో కాలం గడిపిన అనుబంధాన్ని మరవలేక పోతున్నామని,ఎంత స్థాయికి వెళ్లిన తమ గురువుల్ని గుర్తుపెట్టుకుని, గురువులను తల ఎత్తుకునే విధంగా గొప్ప స్థాయికి వెళ్తామని పదవ తరగతి విద్యార్థులు తెలియజేశారు.విద్యార్థి జీవితంలో పదో తరగతి మొదటి మెట్టని, విద్యార్థులు ఈ దశలోనే లక్ష్యాలను ఏర్పరచుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయులు సూచించారు.విద్యార్థులు కృషి, పట్టుదల, క్రమశిక్షణ తో కలిగి ఉండి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.అనంతరం విద్యార్థుల కు భోజన వసతులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, వేముల మమత, కె.మాధవి, జి.సుందర్, టి మురళి, పిఈటి రవీందర్, మోహన్ రావు,ఓ. కృష్ణ, వనం రమేష్, జూనియర్ అసిస్టెంట్ జాహేద్,క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర తదితరులు పాల్గొన్నారు. వ్యాఖ్యతలుగా తొమ్మిదవ తరగతి విద్యార్థులు కల్లెపు శ్రీజ, చిలపాక వర్షితలు వ్యవహరించారు.




# ఆపద మిత్ర శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి



వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చ్ 13 మేజర్ న్యూస్ (సూర్య)ఆపద మిత్ర శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి పేర్కొన్నారు.బుధవారం హసన్ పర్తి మండలం రామారం సమీపంలో ని సహ వికాస భవనంలో జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి విపత్తుల సమయంలో సేవలను అందించేందుకు ఎంపిక చేసిన ఆపద మిత్ర వాలంటీర్ల మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్నిజిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి ప్రారంభించారు. ఆపద మిత్ర వాలంటీర్లు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని సమాజానికి సేవలను అందించాలన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి విపత్తుల సమయంలో ఎదురయ్యే ప్రతికూల పరిస్థితులు, విపత్తుల నిర్వహణ అంశాలను ఆపద మిత్ర వాలంటీర్లు అందించే సేవలు గురించి అవగాహన కల్పించారు.జిల్లా అగ్నిమాపక అధికారి, ఆపద మిత్ర శిక్షణ నోడల్ అధికారి మామిడి భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి అశోక్, హనుమకొండ అగ్నిమాపక కేంద్ర అధికారి నాగరాజు, పరకాల అగ్నిమాపక అధికారి రాజేంద్రం, జిడబ్ల్యూఎంసీ డీ.ఎఫ్.వో శంకర్ లింగం, ఇండియన్ రెడ్ క్రాస్ రాష్ట్ర ఈసీ మెంబర్ ఇ. వి. శ్రీనివాస రావు, శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మొల్లమాంబ జయంతి



ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 13 (మేజర్ న్యూస్): జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో బుధవారం మల్లమాంబ జయంతిని ఘనంగా నిర్వహించారు. ములుగు జిల్లా కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో తొలితెలుగు మహిళా కవయిత్రి కుమ్మర్ల ఆడపడుచు శ్రీ శ్రీ శ్రీ మొల్లమాంబ జయంతి సందర్భంగా ములుగు జిల్లా కమ్యూనిటీ హాల్ వద్ద జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్య అతిథులు జిల్లా అధ్యక్షులు చెల్పూరు రాజకుమార్ పూలమాల వేయడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి కృష్ణ, జిల్లా గౌరవ అధ్యక్షులు, ఆషాడపు దేవందర్, జిల్లా వృత్తి సంగమ్ అధ్యక్షులు చెల్పూరి శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొని జయంతి ఉత్సవాలు విజయవంతం చేయడం జరిగింది.

# ప్రజా సేవతోనే సమాజంలో మార్పు సాధ్యం..!

ప్రజా సేవ చేయాలనే రాజకీయాల్లోకి వచ్చాం

పిల్లలకు సేవ దృక్పథాన్ని అలవర్చాలి

లయన్స్ క్లబ్ ఉచిత అన్న ప్రసాద వితరణ అద్భుతం

హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవలు

లయనిజం సమాజ అభివృద్ధికి ముందుకు రావాలి

లయన్స్ క్లబ్ కు తనవంతు సహకారాన్ని అందిస్తాం

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



ప్రాంతీయ చైర్మన్ రాపాక విజయ్‌ని అభినంధించిన మహిళ సాధికారత తెలుగు అధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి,జగన్ మోహన్ రెడ్డి, ఉప్పల శ్రీనివాస్ గుప్తా పాలకుర్తి,మార్చి 13 (మేజర్ న్యూస్ సూర్య): ప్రజా సేవతోనే సమాజంలో మార్పు సాధ్యమని ప్రజా సేవ చేయాలనే సంకల్పంతోనే రాజకీయాల్లోకి వచ్చామని పిల్లలకు సేవ చేయాలనే ఆలోచనలు అలవాటు చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి బృందవన్ గార్డెన్స్ లో జరిగిన లయన్స్ క్లబ్ 'సుధా ప్రాంతీయ మహాసభ' రాపాక విజయ్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిధులుగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, విశిష్ట అతిధులుగా ఉమెన్ ఎంపవర్మెంట్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ప్రత్యేక అతిధులుగా పూర్వ మల్టీపుల్ చైర్మన్ జె. జగన్ మోహన్ రెడ్డి, అంతర్జాతీయ ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, జిల్లా గవర్నర్ ఎన్.వెంకటేశ్వర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్య ఉచిత అల్పాహార పథకం బాగుందని, సేవా చెయ్యాలనే ఆలోచన పిల్లలో కల్పించాలని, లయన్స్ క్లబ్ కు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. మా అత్త మామలు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఝాన్సీ రాజేందర్ రెడ్డి తమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ సంస్థల ద్వారా ప్రజలకు సేవా చేసే ఆలోచనతోనే రాజకీయాలలోకి వచ్చారని తెలిపారు.రీజియన్ చైర్మన్ రాపాక విజయ్ మాట్లాడుతూ తన పరిధిలో గల పది క్లబ్ లు ఉత్తమంగా రానిస్తున్నాయని, ముఖ్యంగా గత ఎనిమిది నెలల కాలంలో సుమారు 40 లక్షల రూపాయలు వివిధ క్లబ్ ల నుండి, దాతల నుండి సేకరించి పలు సేవా కార్యక్రమాలు చేశామని తెలిపారు.జనగామ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి లో ప్రతి నిత్యం సుమారు మూడు వందల మంది అవసరార్థులకు ఉచితంగా అల్పాహారం మీల్స్ ఆన్ వీల్స్ పేరు మీద అందిస్తున్నామని అన్నారు. తొమ్మిది బాడీ ఫ్రీజర్స్, 140 సిమెంట్ కుర్చీలు,మెగా ఆరోగ్య,మధుమేహ శిబిరాలు విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు తదితర అందించమన్నారు. జిల్లాలోనే మంచి సభ్యత్వాలు పెంచుతూ అత్యుత్తమ స్థానం లో ఉన్నామని, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ సలహాదారు కే సి జాన్ బన్నీ, ఉప గవర్నర్ లు కుందురు వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్ ఆర్య, పూర్వ గవర్నర్ లు కన్నా పరశురాములు, తమ్మెరా లక్ష్మీనరసింహ రావు, డాక్టర్ లవకుమార్ రెడ్డి, పొట్లపల్లి శ్రీనివాస్ రావు జిల్లా కాబినెట్ వెంకట రమణ రెడ్డి, గోపాల్ రావు గ్యాట్ నాయకులు సహచర రీజియన్ చైర్మన్లు, జోన్ చైర్మన్ లు రీజియన్ మీట్ కమిటీ నాయకులు ఏ.రాఘవ రావు, డాక్టర్ బుచ్చిరెడ్డి, రాపాక సుధాకర్, జైపాల్ రావు, అశోక్ కుమార్, నంగునూరి రవీందర్,పాలకుర్తి క్లబ్ అధ్యక్షులు సోమేశ్వర్ రావు,ఉపాధ్యక్షులు మాచర్ల పుల్లయ్య,రీజియన్ కార్య దర్శి బజ్జురి వేణుగోపాల్,గజ్జి సంతోష్,పోగు శ్రీనివాస్, ఇమ్మడి ప్రకాష్, చిదురాల మహేందర్, రమేష్,ప్రసాద్,చిదురాల మహేందర్, వెంకటేశ్వర్లు, సోమేశ్వర్, కృపాకర్ వివిధ క్లబ్ ల బాధ్యులు, నాయకులు రాపాక సత్యనారాయణ, కుమారస్వామి సంపత్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం

### మంత్రి వర్గానికి అభినందనలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం



పరకాల, మార్చి 13, సూర్య న్యూస్: ఎన్నో ఏళ్ల ఉద్యమ ఫలితంగా కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా మంత్రి వర్గ సమావేశంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పా టు చేస్తామని ప్రకటించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ కామిడి సతీష్ అన్నారు. గత ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పి దాట వేశారని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మూడు నెలలో ఇచ్చిన హామి నిలబెట్టుకుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకోవడం ప్రతి రెడ్డి బిడ్డ కి గర్వకారణమ న్నారు. అన్ని జిల్లాలో పేద రెడ్ల పోరాట ఫలితంగా వారి కష్టాలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క్ తో పాటు మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రెడ్ల అండదండలు తప్పని సరిగా ఉంటాయని పేర్కొన్నారు. కార్పొరేషన్ కు చట్టబద్ధతతో కూడినటువంటి 10వేల కోట్ల తో ఏర్పాటు చేయాలని కోరారు. రెడ్డి సంఘం నాయకులు చందుపట్ల తిరుపతి రెడ్డి, బిల్లా రాజిరెడ్డి, పింగిలి దేవేందర్ రెడ్డి, గోపు రాజిరెడ్డి, కూర సురేందర్ రెడ్డి కామిడి రత్నాకర్ రెడ్డి , వెంకట్ రాజిరెడ్డి లు హర్షం వ్యక్తం చేశారు.

## ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం

### మెపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్



పరకాల, మార్చి 13, సూర్య న్యూస్: ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రోఫెషనల్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, మెపా సభ్యులు తాళ్ల రవిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు సీఎం రేవంత్రెడ్డికి, మంత్రి వర్గానికి, సహకరించిన రాజకీయ ప్రము ఖులకు ముదిరాజ్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రిజర్వేషన్ అంశం కూడా పరిష్కరించాలని , ఎన్నికల హామిలో కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని బిసిడి నుండి బిసి ఏకు మర్చాలని ముదిరాజ్ ల పక్షా న ప్రభుత్వాన్ని కోరారు.

## మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి



### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 13, మేజర్ న్యూస్: మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మత్తు పదార్థాల నియంత్రణపై ఆయా శాఖల అధికారులతో నెల వారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యా సంస్థల్లో మత్తు పదార్థాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఎన్ని కేసులు నమోదయ్యాయనే వివరాలను పోలీస్ , ఎక్సైజ్, టిఎస్ న్యాబ్ , రైల్వే పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అవగాహన కార్యక్రమాల నిర్వహణతో సమాజంలో మార్పును తీసుకు రావచ్చునని అన్నారు. సెంట్రల్ జోన్ డిసిపి మహమ్మద్ అబ్దుల్ బారి మాట్లాడుతూ ప్రతి నెల రెండో బుధవారం నార్కోటిక్ కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాలనియంత్రణకు చర్యలు



చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని డయల్ 100 కు లేదా సమీప పోలీస్ స్టేషన్ కు తెలియచేయాలన్నారు. సమావేశంలో డిఈఓ డాక్టర్ అబ్దుల్ హై , డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అగ్రికల్చర్ జేడి రవీందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.